తొలి ఆధునిక తెలుగు కథ శత వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా

# సంక్రాంతి పెద్ద కథల పోటీ!

# రు. 15,000/- బహుమతులు!

తెలుగు కథ శతవార్షికోత్సవాలు గత సంవత్సర కాలంలో ఎందరో ఎన్నో విధాలుగా తమకు తోచిన రీతిలో అంగరంగ వైభోగంగా నిర్వహించారు. పరిమితుల మేరకు 'రచన' కూడా ఆ దిశగా అడుగులు వేసింది. అంతటితో ఆగిపోకుండా భవిష్యత్తులో కూడా ఆ వరవడిని కొనసాగించాలనే తపనతో ఉంది.

## అందులో భాగమే ఈ ప్రత్యేక పెద్ద కథల పోటీ!

తెలుగు కథాసాహిత్యాన్ని సుసంపన్నం చేయబూనిన ప్రయత్నాలలో ఇది మరొక ముందడుగు కాగలదు. తగినంత సమయం ఇవ్వబడింది కాబట్టి కథకులందరూ ఇతోధికంగా - స్వేచ్ఛగా - కృషి సల్పి ఈ పోటీ ద్వారా మరిన్ని గొప్ప కథలను తెలుగు పాఠకులకు అందించాలన్నది మా అభిలాష!

*పెద్ద కథల పోటీకి సూచనలు :*

❖ *కథావస్తువుని బట్టి కథ నిడివి కాబట్టి పేజీల పరిమితి లేదు.*

***వ్రాతప్రతిలో కనీసం 30-40 పేజీలకు తక్కువ కాని కథలను మాత్రమే ఈ పోటీకి పంపాలి.*** *అలాగని నవలికలుగా రూపాంతరం చెందిన కథలను పంపరాదు. అలాగే మామూలు నిడివిగల కథలను కూడా ఈ పోటీకి పంపరాదు.*

❖ *ఎంపిక అయిన కథల సంఖ్యను బట్టి బహుమతుల మొత్తం నిర్ణయింపబడుతుంది.*

❖ *కథావస్తువు ఏదైనా కావచ్చు. సమకాలీన జీవితాన్ని, మానవత్వపు విలువల్ని ప్రస్ఫుటింపజేసేవిగా ఉండాలన్నది మా అభిమతం. అలాగని కథలు కేవలం సీరియస్‌గా రాయబడాలన్నది కొలమానం కారాదు. విలువల్ని విడనాడకుండా ఆహ్లాదకరంగానూ రాయవీలుంటుంది గదా!*

❖ *బహుమతి పొందిన కథలు కాక, మా పరిధుల మేరకు, ప్రచురణార్హం అనుకున్న కథలు 'రచన'లో సాధారణ ప్రచురణకు అంగీకరింపబడతాయి. వాటికి ఎలాంటి నగదు పారితోషికమూ ఉండదు.*

❖ *అను ; ఐలీప్ ; లేఖిని; యునికోడ్ ; విజన్ - చిత్ర, మేఘన ; బరహా; శ్రీలిపి లలో టైపు చేసిన వారు సాఫ్ట్ కాపీలు సిడిలలో పంపవచ్చు - కాని హార్డ్ కాపీలు కూడా తప్పనిసరిగా పంపాలి.*

❖ *తగినన్ని స్టాంపులు అంటించిన స్వంత చిరునామా గల కవర్లను జత చేసిన కథలు మాత్రమే, ప్రచురణకు అంగీకరింపబడని సందర్భంలో, త్రిప్పిపంపడం జరుగుతుంది.*

❖ *బహుమతుల నిర్ణయంలో సంపాదకునిదే తుది నిర్ణయం.*

❖ *పోటీ ఫలితాలు, బహుమతులు అందజేస్తున్నవారి వివరాలు సంక్రాంతి (జనవరి, 2011) సంచికలో.*

*కథలు పంపాల్సిన చిరునామా :*

'రచన' ఇంటింటి పత్రిక, 1-9-286/2/P, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్ - 500 044

## కథలు అందాల్సిన చివరి తేదీ : 10 అక్టోబర్, 2010

# తెలుగు సాంస్కృతిక సమితి (ఐ.ఐ.యస్సి., బెంగుళూరు)

## రాచకొండ రచనాపురస్కార సమితి

## చర్చ (బెంగుళూరు)

సంయుక్త ఆధ్వర్యంలో

# రాచకొండ రచనా పురస్కారం

మరియు

# ఇతర సాహితీ కార్యక్రమాలు

## 7 ఆగస్టు, 2010 :: స్థలం : చోక్సీ హాల్ (ఐ.ఐ.యస్సి.)

సమయం : ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు

పలకరింపులు : గం. 9.00 - 9.30 :: వీడ్కోలు : గం. 4.30 - 5.00

**- 14వ రాచకొండ రచనా పురస్కారం** (గం. 9.30 - 11.30)

అధ్యక్షత : ఆచార్య కాళీపట్నం రామారావు

పురస్కార గ్రహీత : శ్రీమతి ఓల్గా

పరిచయం : ఆచార్య కుందుర్తి రజనీకాంత్

సభానిర్వహణ :

ఆచార్య నరహరి ; శ్రీ శ్రీకాంతరెడ్డి ; శ్రీ పవన్ ; ఆచార్య కవనశర్మ ; 'రచన' శాయి

**- చర్చాకార్యక్రమం :: ఆధునిక తెలుగు కథ - యువత**

చర్చ దిశానిర్దేశన : ఆచార్య అనంత్ సురేష్ ; శ్రీ అమరేంద్ర (గం. 11.30 - 12.30)

భోజన విరామం : (గం. 12.30 - 2.00)

చర్చాకార్యక్రమం : (గం. 2.00 - 4.30)

సభానిర్వహణ :

ఆచార్య అనంత సురేష్ ; శ్రీ అమరేంద్ర ; శ్రీవంజారి శివరామకృష్ణ ;

శ్రీ 'మనసు' రాయుడు ; శ్రీ వికాస్ ; శ్రీమతి శ్రీవల్లీరాధిక ; శ్రీ దుర్గాప్రసాద్

## సాహితీ మిత్రులందరూ ఆహ్వానితులే!

# రచన ఇంటింటిపత్రిక

సంపుటి : 10
సంచిక : 5
ఆగస్టు : 2010

213

పేజీలు : 100
వెల : ₹ 25/-

ముఖచిత్రం : కోతికొమ్మచ్చి  ముఖచిత్రం : బాపు



చిరునామా : 1-9-286/2/P; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర); హైదరాబాద్ - 500 044.
ఫోన్ : (ఆ): 040 - 2707 1500 :: (ఇ): 040 - 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com ; www.rachana.net*



**సంపాదకీయం.....** 5

**ప్రత్యేకరచన : రమణీయరమణాయణం** - వసుంధర 39

## కథలు

కథాప్రహేళిక కథ ::
వీర్రాజు - శశిసారధి 25
కథాపీఠం కథ :: ధ్వని - వివినమూర్తి 30
మిధునం - ఎమ్మెస్వీ గంగరాజు 45
ఆ రోజు - ఎలక్ట్రాన్ 50
వంతెన - కె. రజని 62
కాడెడ్లు - ఎకరం నేల
- శిరంశెట్టి కాంతారావు 57
ఎవరైతే ఏంటి? - వాణిశ్రీ 72
అనువాద కథ :: పందెం
- ఆంగ్లం : రోనాల్డ్ దాల్
- తెలుగు : సిహెచ్. శ్రీనివాసమూర్తి 76
అనగనగా ఒక మంచి కథ
ముక్కుపొడీ - డొక్కు సైకిలూ
- క్రోవి రామమోహనశాస్త్రి మరియు
బుర్రా వెంకట్రాయశర్మ 85
మేమూ ఇంకా మనుషులమే
- ఇచ్ఛాపురపు రామచంద్రం 89

## శీర్షికలు

ఉత్తరరచన 6
దీపావళి కథల పోటీ గురించి 7
పజిలింగ్ పజిల్ – 213
నిర్వహణ : సుధామ 8
సాహితీ వైద్యం – వసుంధర 54

## సీరియల్ రచనలు

ఉల్లాసంగా....ఉత్సాహంగా....
- వసుంధర 12
ఆకాశవాణిలో నా అనుభవాలు
- డి. వెంకట్రామయ్య 93
అమెరి 'కాకమ్మ' కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 96

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు


వచ్చే సంచిక .....

**త్రిపురనేని గోపీచంద్**

**శతజయంతి ముగింపోత్సవాల సందర్భంగా**

**విశేష సంచిక!**


The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





**మార్కెటింగ్**

**పచిపాల మార్కెటింగ్**
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్‌నగర్,
హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702

**సంపాదకుడు**
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**

**అసోసియేట్ ఎడిటర్**
'హంసలేఖ'


***The Only Magazine Administered by Writers***

**అం**తరిక్ష పరిశోధనారంగంలో భారత దేశం కొన్ని అగ్రరాజ్యాల సరసన సగర్వంగా చేరింది.

ప్రపంచంలో కేవలం నాలుగు కరెన్సీలకి మాత్రమే 'గుర్తు'లున్నాయి – ఇన్నాళ్లుగా! ఇప్పుడు వాటి సరసన మన దేశపు రూపాయి కూడా చేరడం ప్రతి భారతీయుడూ గర్వించదగ్గ విషయం! ఆ నాలుగు కరెన్సీలకున్న 'బలం' మన రూపాయి కూడా త్వరలో సముపార్జించుకోవాలని కోరుకుందాం.

సామాన్యంగా ఇలాంటి 'గుర్తు'ల కోసం ఏ విదేశీ సంస్థనో, స్వదేశీ వాణిజ్య సంస్థనో పోటీపడి నెగ్గుకు రావడం పరిపాటి. తద్భిన్నంగా మన రూపాయి 'గుర్తు'ను రూపొందించినది ఒక సామాన్య విద్యావేత్త కావడం హర్షించదగిన విషయం. అందుకు రూపాయి 'గుర్తు' రూపశిల్పి శ్రీ డి. ఉదయకుమార్‌కు అభినందనలు!






*'రూపాయి గుర్తు' రూపశిల్పి : డి.ఉదయకుమార్*
*సురేంద్ర – 'కార్టూన్‌స్కేప్' (తెలుగులో కాప్షన్ జోడించి). 'ది హిందు' సౌజన్యంతో....*

ఇప్పుడున్న నాలుగు దేశాల కరెన్సీ 'గుర్తు'లకు లేని ఓ ప్రత్యేకత మన రూపాయి 'గుర్తు'కు ఉంది. అది – మన జాతీయ జెండా రూపం ఆ 'గుర్తు'లో ప్రస్ఫుటించడమే! దేవనాగరి లిపి నుండి ఈ 'గుర్తు'ని రూపొందించడం ముదావహం. దానివల్ల అనేకానేక భారతీయ భాషాభిమానుల అభ్యంతరాల వెల్లువకు ఆనకట్ట పడిందనడం సత్యదూరం కాదు! జాతీయాభిమానంగల ఓ భారతీయుడు రూపొందించిన 'గుర్తు'లో ఇలాంటి విశేషం ఉండడం సహజాతి సహజం గదా!

ఈ వార్తను ప్రకటిస్తూ 'ది హిందు' పత్రిక ఒక భావస్ఫోరక 'కార్టూన్‌స్కేప్' ప్రచురించింది. దాని చిత్రకారుడు సురేంద్ర! అతను ప్రసిద్ధ కథకుడు, నవలాకర్త, పాత్రికేయుడు 'తులసీకృష్ణ'(పి.రామకృష్ణారెడ్డి)గారి కుమారుడు. 'రచన'(1992–97)లో కార్టూన్లు, కథా చిత్రాలు, కవనశర్మగారి *'తియ్యని బాధ'* నవలకి (కొండొకచో 'సుజాత' పేరుతోనూ) చిత్రాలు గీశాడు. 'ది హిందు'లో చాలామంచి కార్టూన్లు చాలాసార్లు వేశాడు. ఇంగ్లీషులో సాదాగా సంతకం చేస్తుంటాడుగానీ తెలుగులో సంతకం చిత్రంగా చేసేవాడు.

**సురేంద్ర** కి రచనాభినందనలు!

**213**

**ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

# ఉత్తరం రచన



దాసరిగారి స్మృతి సంచిక 'అద్భుతం'! వర్ణించడానికి యింతకన్నా యింకో పదం నాకు స్ఫురించలేదు. ఒక రచయిత గురించి యిలా లోగడ వచ్చినట్లుగా నాకు తెలియదు. మీరు ధన్యులవుతూ, మమ్మల్ని ధన్యుల్ని చేశారు. ఆ రోజుల్లో దాసరిగారి కొత్త సీరియల్ ఏమిటా అనీ, యీ రోజుల్లో వారి పాత సీరియల్ ఏది ప్రచురించబోతున్నారా అనీ 'చందమామ' పాఠకులు అందరూ ఎదురు చూస్తువున్నవారే!

దాసరిగారి సీరియల్సు గురించీ, విజయావారి చిత్రాల గురించీ, ఘంటసాల పాట గురించీ తెలియని, వినని తెలుగు వాడు వుండడు. ఉంటే వాడు తెలుగువాడే కాదు.

*– డి.ఎస్. శంకర్ (వక్కలంక)*

వెంకటరామయ్యగారి, 'ఆకాశవాణిలో నా అనుభవాలు' నాకు చాలా ఆసక్తికరంగా ఉన్నాయి. ఎందుకంటే నా చిన్నప్పటి నుంచీ ఈ రోజు వరకూ నేను రేడియో అభిమానిని, శ్రోతనూ కనుక.

నేను మే 1960లో మొట్టమొదటగా హైదరాబాదు వచ్చినప్పుడు ఆకాశవాణి – హైదరాబాదు కేంద్రం చూడడం తటస్థించింది. ఒక మిత్రుడు ద్వారా నళినీమోహన్‌గారు స్టూడియో చూపించారు. ఆయన వార్తలు చదివే గది చూపించారు. ఒక గదిలో దాశరథిగారు, శారదా కుమారిగారు (తరువాత శ్రీనివాసన్) ఏదో రికార్డింగు చేస్తున్నారు. నళినీమోహన్‌గారు చూపించారు వారిని. ఆయనకి వేరే పని ఉంది కాబోలు 'సెలవా మరి' అని మాకు నమస్కారం పెట్టారు. అంతకుముందు ఆయన గొంతు వింటున్న నాకు ఆయన్ని కలవడం మహానందమైంది. మద్రాసు నుండి బదిలీ మీద వచ్చానని చెప్పారు. వాళ్ల జీతాలు చాలా తక్కువని ఇపుడు తెలిసింది.

వెంకటరామయ్యగారూ మీ తదుపరి అనుభవాలు చదవడానికి ఎదురు చూస్తూంటాను.

*– వి.వి.ఎల్.ఎన్. శాస్త్రి (కాకినాడ)*

'రచన' మే–2010 'దాసరి సుబ్రహ్మణ్యం స్మృతి సంచిక చదివాను. లక్షలమంది హృదయాలను స్పందింపజేసిన దాసరి గారిని పరిచయం చేసిన మీకు కోటి నమస్కారాలు. నేను తిరుపతిలో మూడు సంవత్సరాలు తెలుగు సాంస్కృతిక ఉత్సవాలకు – భూమన కరుణాకర రెడ్డిగారి కోరికపై – తెలుగు ప్రముఖుల చిత్రాలు వేసేవాడిని. నన్నయ మొదలు 150 మంది వరకూ వేశాను. ఇప్పుడు ఆ ఉత్సవాలు లేవు. అయినా నా కోసం వేసుకుంటున్నాను. మీ 'రచన'లోని చంద్ర వంటి వారు వేసినవి కూడా నాకు ఉపయోగపడ్డాయి. ఇప్పుడు దాసరి, చిత్రా బొమ్మలు కూడా చేరుతాయి. 1969–74 వరకూ సినిమాలలో పనిచేసేటప్పుడు వారిని తరచూ కలిసేవాడిని. ఎటువంటి ప్రత్యేక సౌకర్యాలు లేని టేబుల్‌పై ఇండియన్ ఇంకు, క్రోక్విల్‌తో బొమ్మలు వేసేవారు. 4,6,8 అంగుళాల సైజుల్లో ప్రపోర్షన్, పర్‌స్పెక్టివ్, సూక్ష్మాతి సూక్ష్మంగా చిత్రించేవారు. అటువంటి మహనీయులను పరిచయం చేసిన రచయితలకు, చిత్రకారులకు, మీకు ధన్యవాదములు.

*– సింగంపల్లి సత్యనారాయణ (తిరుపతి)*

రూపాయి సింబల్ గురించి మీరు పంపిన మైలు అందింది. ఎలా డవున్లోడ్ చేసుకోవాలి? కంప్యూటర్ పరిజ్ఞానం అంతగా లేని నాకు పూర్తిగా అర్థమవలేదు. మరోసారి ప్రయత్నిస్తాను.

జూలై 'రచన' ఈ రోజే ( 22) తడిసి ముద్దయై వచ్చింది. ఫాను వేసి ఆరబెట్టాను. రేపు ఉదయానికి పూర్తిగా ఆరుతుందనకుంటాను. ప్రతి పేజీ చూడాలని ఆతృతగా వుంది కాని ఎక్కడ చినుగుతుందోనని భయంగా వుంది.

– మట్టెగుంట వెంకట అప్పారావు (రాజమండ్రి)

*(కారణం తెలియదుగాని అన్ని ఊళ్లకీ చాలా ఆలస్యంగా చేరుతున్నదట జూలై సంచిక హైదరాబాదుతో సహా! – సం.)*❖

## నెల నెలా రెండు కథలకు, చెరో అర్థ వెయ్యిన్నూట పదహారు రూపాయలు బహుమతి!

*శ్రీ జనార్దన మహర్షి తెలుగు చలనచిత్రరంగ రచయితగా అందరికీ సుపరిచితులు. 'వెన్నముద్దలు' రచయితగా సాహితీప్రియుల నాకట్టుకున్నారు. 'గుడి' (నవల), 'నాకు నేను రాసుకున్న ప్రేమలేఖ' (విలక్షణ రచన) – నేరుగా, పుస్తక రూపంలో ప్రచురించారు. ఆయన ప్రతీ నెలా 'రచన'లో ప్రచురింపబడే కథల (అనువాద కథ; కథాపీఠం కథలు మినహాయించి)లో రెండింటికి చెరో అర్థ వెయ్యిన్నూటపదహారు రూపాయల బహుమతి యివ్వ సంకల్పించారు. గత నెల ఒక కథకే బహుమతి అందజేసిన కారణంగా జూలై 'రచన'లో ప్రచురింపబడిన కథలలో మూడింటికి బహుమతులు. అవి –* **'ఆశీర్వచనం' : అరుణ నిష్ఠల; 'జీవనహేల' : శివాని; నగటు మనిషి కథ : గరిమెళ్ల సూర్యకాంతి.** *బహుమతి పొందిన కథకులకి అభినందనలు!*

*బహుమతి ప్రదాత అందజేసిన చెక్కులను ఆయా కథకులకు పంపడం జరిగింది. – సంపాదకుడు*

# దీపావళి కథల పోటీ గురించి.....

**ఈ** కథల పోటీకి కథకుల నుంచి స్పందన బాగానే ఉంది.

కానీ –

'కథావస్తువుని బట్టి కథ నిడివి కాబట్టి పేజీల పరిమితి లేదు. అలాగని నవలికలుగా రూపాంతరం చెందిన కథలను పోటీకి పంపరాదు' అన్న ముఖ్యమైన నిబంధనకి ఎవరూ ప్రాముఖ్యత ఇచ్చినట్లు లేదు.

ఈనాడు దాదాపు అన్ని పత్రికలూ 5–6 పేజీలు మించని కథలనే ఆహ్వానిస్తుండడం కథకుల మదిలో ప్రగాఢంగా నాటుకుపోయినట్లుంది. ఆ కారణంగానే కాబోలు 4 నుంది 12 పేజీల నిడివిగల కథలు మాత్రమే పోటీకి అందేయి. వ్రాతప్రతిలో 20 పేజీలున్న కథలను ముగ్గురు మాత్రమే పంపారు. ఇవి కూడా 'రచన'లో సామాన్యంగా ప్రచురించే కథల నిడివిని మించవు.

డిసెంబర్, 2009 'రచన'లో 'పెద్ద కథలకి కాలం చెల్లినట్లేనా?' అన్న వ్యాసం ప్రచురించాం. అందులో కొందరు సీనియర్ కథకులు మన పత్రికలు పెద్ద కథల ప్రచురణ పట్ల నిరాసక్తత చూపడం గురించి ఆవేదన వెలుబుచ్చారు. దీనికి స్పందనగా చాలామంది 'పెద్ద కథల పోటీ 'రచన' నిర్వహిస్తే బాగుంటుంది కదా' అన్న అభిప్రాయం వెలిబుచ్చారు. పైగా కొందరు బహుమతులు ఆందించ డానికి ముందుకు వచ్చారు.

నిజానికి పోటీలతో ప్రమేయం లేకుండానే లోగడ 'రచన'లో – అచ్చులో 12 నుండి 25 పేజీల కథలను – ఒకే సంచికలో – ప్రచురించి ఉండడం రచనాభిమానులకు తెలిసిన వాస్తవమే!

అయినా –

ఈసారి పోటీకి కథకులెవ్వరూ పెద్ద కథలను పంపే ప్రయత్నం చేయలేదు – తగినంత సమయం ఇచ్చినా కూడా!

ఆ కారణంగా –

దీపావళి కథల పోటీలో పాల్గొన్న కథకులను నిరుత్సాహపరచకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రకటించిన ప్రత్యేక బహుమతి మొత్తాలను ఈ పోటీకి కేటాయించి, ₹15,000/–లతో మరోసారి **పెద్ద కథల పోటీ**ని ప్రకటిస్తు న్నాం. ప్రకటించిన ప్రకారం దీపావళి కథల పోటీ ఫలితాలను దీపావళి (నవంబరు) సంచికలో ప్రకటించగలం.

ఈసారైనా కథకులు – సీనియర్ కథకులతో సహా – మా అంచనాలకు తగినట్లుగా పెద్ద కథలను పంపి పెద్ద కథలకు కాలం చెల్లలేదని నిరూపించ గలరన్న ఆశాభావంతో.....

– సంపాదకుడు

వివిన మూర్తి

# స్పర్శ




**నే**ను అనేకం.

అందులో రెండు ముఖ్యం.

నా అంధత్వం. నా ఇస్లాం.

ఈ రెంటిలో ఏది తెలిస్తే ఆమె నోరు మూత పడుతుంది.. ? ఏది తెలిస్తే మరింత పెద్దదవుతుంది.. ? ఆకాశంలో సగమైన మొగవాళ్లు మిగిలిన సగాన్ని తాకటంలో మలిన వాంఛలు తప్ప మరే అనివార్యతలూ ఉండవన్న ఆమె నమ్మకం వమ్మవుతుంది.. ? నన్ను తిడుతున్నావిడ పూలు నా ముక్కుకి తగిలాయి.. నాలాగే పొడుగు అయ్యుంటుంది. నా పొడుగుని, నా వెడల్పాటి రొమ్ముని చూసి అమ్మీజాన్‌లో ఆనందం వినిపించేది.. తతిమ్మా వారిలో ఖుదాకీ మర్జీ వినిపించేది. అసంకల్పితంగా ఆ పూల పరీమళాన్ని నా శ్వాస పీల్చుకుంది. ఆ శ్వాసే కాకుండా నా శరీరంలో ఏదైనా భాగం ఆమెకు తగిలి ఉండవచ్చు. అదీ నా అపరాధం.

ఆలోచనలు వేగంగా ఒకదాని మీద



# కథాపీఠం

> కళ్లుండీ చెవుల్నే నమ్ముకున్నవాళ్లెక్కువైన సమాజం ధ్వని మీద ఆధారపడకా తప్పదు. ఒకస్థాయి దాటిన ధ్వని ప్రశాంతతని దూరం చేయకా మానదు...
>
> – వసుంధర

నుంచి ఒకటి దొర్లుతున్నాయి..

నేను ప్రతిస్పందించకముందే ఆమె బస్సులోని జనాన్ని, బహుశా మగ జనాన్ని నా దుశ్చర్యకు వెంటనే ప్రతిస్పందించమని వేడుకుంటోంది. అటునున్న జనానికి నా నల్ల కళ్లజోడు సందేహం కలిగిస్తోందను కుంటాను. చేతిలో ఓ చప్పుడు కఱ్ఱ ఉండి ఉంటే వాళ్లకి ఆ సందేహం లేకుండా పోయేది.

ఆమె తిట్లకూ, జనం సందేహాలకూ, నా ఆలోచనలకూ ముగింపునిస్తూ... ఓ మెత్తని చెయ్యి, అంతకన్న మెత్తని స్వరం, ఆ వ్యక్తిత్వం నిండుకూ నింపిన గులాబి అత్తరులోంచి అప్పుడే బయటపడ్డట్టు... నాకు అల్లా ప్రసాదించిన నాలుగు జ్ఞానేంద్రియాలలో మూడింటిని ఒకేమారు ఉత్తేజితం చేస్తున్నట్లు... ఇక్కడ కూర్చోండి.. అని కూర్చోబెట్టింది.

“మంచిపని చేసావు కన్నా.. కూర్చోండి లాయరుగారూ..”.



**– 2 –**

ఆ మెత్తదనం పేరు సత్య. ఆ సత్యను లోకంలోకి తీసుకు రావటమే కాకుండా, నా జ్ఞాపకాలలోనే నిక్షిప్తమై పోకుండా నా జీవితంలో కొనసాగే వీలు కల్పించిన వాడు సూర్యచంద్రవర్మ.

గుడ్డి లాయరుని. ఎవ్వరైనా గుర్తుంచు కుంటారు. వర్మ నన్ను నా కారుతో సహా గుర్తుంచుకున్నాడు. మీరీ రోజున కారులో రాలేదేం– అదీ తొలి ప్రశ్న. కారులో వస్తుంటాను. రాగలను. రాగలపాటి అతి కొద్దిమంది భారతీయ ముస్లింలలో ప్లీజ్

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# కోతికొమ్మచ్చి

## రమణీయ రమణాయణం

శ్రీరాముడు తండ్రి మాట నిలబెట్టడానికి వనవాసం చేసాడు. ఆలిని వెనక్కి తెచ్చుకుందుకు రావణుడంతటివాడితో తలపడ్డాడు. బిడ్డగా, అన్నగా, భర్తగా, మిత్రుడిగా, రాజుగా ఆదర్శప్రాయుడని పించుకున్నాడు. పురుషోత్తముడైన రాముడు కథానాయకుడైతే – కవికి రవంత ప్రతిభ ఉంటే చాలు – కావ్యం కమనీయమై పండితపామరులను ఒప్పించి మెప్పింవగలదని విని వాల్మీకి దేవ భాషలో రామాయణం వ్రాస్తే ఆయన అనుకున్నంతా జరి గింది. దానికి అలనాటి భాస్కర, గోపీనాథ, మొల్ల వగైరాలూ – ఇలనాటి విశ్వనాథ వారూ చేసిన తెనుగుసేతలు కూడా అంత పేరూ తెచ్చుకున్నాయి. వారిది కారణజన్ముల శైలి కాబట్టి – వారి కావ్య రచనల్లో కవుల ప్రతిభ రవంత అనడం – కొండంతల్ని గోరంతలు చేయడమే అవుతుంది!

శ్రీరాముడు వనవాసంలో తమ్ముడిచేత సేవలు చేయించు కున్నాడు. వాలిని చెట్టుచాటు నుంచి చంపి ప్రతిఫలంగా మొత్తం వానర సైన్యాన్ని వారికి సంబంధంలేని యుద్ధంలోకి దింపాడు. ఇంతాచేసి తెచ్చుకున్న భార్యని ఓ పామరుడి మాటమీద అడవుల పాలు చేసి అహోరాత్రాలు ఆమె కోసం విలపిస్తూ శేషజీవితం గడిపాడు. ఈ ఆరోపణలకి వాల్మీకి తనదైన శైలిలో బదులిచ్చాడు రామాయణంలో. కానీ ఆయన బదులు సత్య నిరతుడైన రాముడే తన కథ వ్రాస్తే? అది గాంధీ మహాత్ముడి ఆత్మకథలా ఆసక్తికరంగా ఉన్నా – రసవత్తరం కాగలిగేదా?

శ్రీరాముడు మనిషి రూపంలో దేవుడని భక్తులంటే – ప్రతి మనిషిలో దేవుడున్నాడని వేదాంతులంటారు. కావ్యానికి కథకంటే రచనాప్రతిభ ముఖ్యమని రామరాజభూష ణుని 'వసుచరిత్ర' నిరూపిస్తుంది. ఐనా కవులెవ్వరూ కావ్యరచనకు సామాన్యుడి కథనో, స్వీయ చరిత్రనో ఎన్నుకోలేదు. కావ్యరచనకు నారదుని వంటి ఋషులదో, భోజుని వంటి సాహితీపోషకులదో ప్రేరణపై ఆధారపడడం – సకల గుణాభిరాముడే కథానాయకుడు కావాలని – వారిని ప్రేరేపించిన వారు అనుకోవడం అందు క్కారణం కావచ్చు. కాళిదాసు అంతటి వాడు దుష్యంతుడి పాత్రను సలక్షణం చేయాలని తాపత్రయ పడ్డాడు. అభిజ్ఞానశాకుంతలాన్ని అజరామరం చేయడానికి దుర్వాసుడి శాపం కీలకమనుకున్నాడు. అదీ ఆ కారణజన్ముల సాహితీవాతావరణం.

20వ శతాబ్దంలో పుట్టి వామనుడి ఊపందుకున్న తెలుగు కథకు పుష్టినిచ్చిన వారెందరో ఉన్నా – అనితరసాధ్యమైన భాష, శైలి పరంగా – కారణజన్ములనదగ్గవారు గురజాడ అప్పారావు (మచ్చుకి 'కన్యాశుల్కం'), రాచకొండ విశ్వనాథశాస్త్రి (మచ్చుకి 'ఆరు సారా కథలు'), ముళ్లపూడి వెంకటరమణ (మచ్చుకి 'ముత్యాలముగ్గు' డైలాగ్స్) అని స్వాభిప్రాయం. వీరిలో చివరి వ్యక్తి కథే 'కోతికొమ్మచ్చి'.




వెంకటరమణది సాధారణ మధ్యతరగతి. సాధారణమంటే – కొన్నాళ్ల భాగ్యం కొన్నాళ్ల దౌర్భాగ్యం తర్వాత – కందుకమును పోలిన సుజనుడికిలా ఉన్నత శిఖరాలు! సాధా రణమంటే – హిమాలయాలు కొందరికీ, ఇంద్రకీలాద్రి కొందరికీ ఉన్నతశిఖరం కావడం! సాధారణమంటే – తగుమాత్రం దురలవాట్లు, తగువుల మాత్రం పొగరు, తగిన చదువుపట్ల నిర్లక్ష్యం, తగని హాస్య ప్రియత్వం ఉన్న ప్పటికీ – లక్ష్యం చేరు కుందుకు అవసరమైన ఆత్మవిశ్వాసం, పట్టు

(మిగతా భాగం పత్రికలో చదవండి)

# ముక్కుపొడీ ఒక్కుసైకిలూ



క్రోవి రామమోహన శాస్త్రి * బుర్రా వెంకట్రాయశర్మ

రామన్న పంతుల్ని ఎరగని పిన్నలుగానీ, పెద్దలుగానీ ఆ టౌను మొత్తం మీద ఎవ్వరూ ఉండరు. ఎవరైనా పరాయిపూరువాళ్ళు వచ్చి బజార్లో కనిపించిన పిల్లవాడ్ని పిలిచి "రామన్న పంతులుగారెక్క డుంటారు" అని ప్రశ్నిస్తే వెంటనే అప్పజెప్పినట్లు ఆయన అడ్రసు పూర్తిగా చెప్తారు. ఇంకా కావాలంటే ఆయన ఏ వేళప్పుడు ఏ సెంటరు కొస్తారో, ఏ బజారున వస్తారో మొదలైన వివరాలు కూడా చెప్పేస్తారు.

ఇంతకీ ఈ రామన్నపంతులుకున్న ప్రత్యేకత ఏమిటని అడుగుతారేమో! గద్దెలెక్కి గంటల తరబడి పీడిత ప్రజానీకపు బాధామయ గాథలను గురించి ఊకదంపుగా సరుకులేని ఉపన్యాసాలిచ్చే రాజకీయవేత్త కాదు. రత్నకిరీటాలు నెత్తిన పెట్టుకుని, స్వర్ణ పల్యంకికలో పట్టుపరుపులపై అధివసించి – ఆనాడు స్వర్గంలో నహుష చక్రవర్తి దేవరాజై శచీదేవి ప్రేమసాధనకై మునులచే పల్లకీ మోయించుకున్నట్లు – సాటి మానవులచే పల్లకీ మోయించుకుంటూ – కాళ్ళు కడిగినందుకూ – నెత్తిన ఆ నీళ్ళు చల్లుకున్నందుకూ – పూజ చేయించినందుకూ – ఫలహారం పెట్టినందుకూ – రకాల వారీగా ఇంతింత అని ఫిక్స్‌డ్ రేట్లు మూఢభక్తుల నుండి వసూలు చేసుకుని ఏవో అర్థం గాని బోధలు చేసే మతాధికారి కాదు... మంత్రి కాదు...

ఉన్నత ఉద్యోగీ కాదు.... ధనికుడు అసలే కాదు... ఒక సామాన్యుడు... ఆర్థికంగా... శాస్త్రీయంగా – సైనికంగా వెనుకబడి, శాంతి కోసం పాకులాడుతున్న పవిత్ర భారతదేశం ఉరఫ్ రామరాజ్యంలో పుట్టి పెరిగి వోటు హక్కు పొంది రెండు దశాబ్దాలు గడిచిపోయిన ఒక సామాన్య పౌరుడు... అతడే రామన్న పంతులు....

అందరిలా సామాన్య పౌరుడే అయినా రామన్న పంతులికి కొన్ని ప్రత్యేకతలు ఉన్నాయి. అయితే ప్రత్యేకతలు ప్రతివారికీ ఉన్నా, అందరికన్నా మిన్నగా వెల్‌నోట్ కావడమే అతని ప్రత్యేకత.

కొన్ని ముఖ్య కారణాలు –

రామన్నపంతులొక రచయిత. రచయితగా 'రామన్నపంతులు' అనే పేరుకు పేరు లేదు. యావదాంధ్ర ప్రజానీకం, పత్రికాలోకం 'నస్యప్రియ' నామధేయుడ్ని రచయితగా గుర్తించింది.

ఆ టౌనులోకం మాత్రం 'నస్యప్రియ' ఉరఫ్ రామన్నపంతుల్ని ప్రసిద్ధ నవలా రచయితగా గౌరవించింది.

సూటిగా చెప్పక తప్పదు. రామన్నపంతులే నస్యప్రియుడు.

రామన్నపంతులికి నస్యమంటే ఎంత ప్రియమో రెండు ముక్కల్లో చెప్పేస్తాము. అతనికి కిళ్ళీ, సిగరెట్ మొదలైన దురభ్యాసాలేమీ లేవు గనుక – ఎవరింటికైనా భోజనానికి వెళ్ళినప్పుడు భోజనానంతరం ఆ గృహస్తు దండిగా ఒకటి, రెండు పట్లకు సరిపడ నస్యం ఇవ్వడం బహుదా కద్దు. అలా జరగదా...! అప్పటికప్పుడే పంతులా ఇల్లు వదలి బజారుకెళ్ళి కొనుక్కుని మరీ ఆ యింట్లో అడుగు పెట్టేవాడు.

ఏ పెళ్ళిలోనైనా ఎంత ఎక్కువ దక్షిణ ముట్టినా సరే

(మిగతా భాగం పత్రికలో చదవండి)

చిత్రకారుడు : బాపు (1962)

# ఆకాశవాణిలో నా అనుభవాలు

పి. వెంకట్రామయ్య

(గత సంచిక తరువాయి)

ఐదారు సంవత్సరాలయిందనుకుంటాను. బుచ్చిబాబు గురించి జరిగిన ఒకానొక సాహిత్యసభలో నాతోపాటు ప్రసంగించిన ఒక సుప్రసిద్ధ రచయిత్రి (ఇప్పుడు లేరు) సభ ముగిసి బయటకు వస్తుండగా నన్నడిగారు –

"ఏమిటండీ వెంకట్రామయ్యగారూ, ఈ బుచ్చిబాబు గురించి అందరూ ఇంత గొప్పగా చెబుతారు.... నేనైతే ఎప్పుడూ ఆయన రచనలేవీ ఎంజాయ్ చెయ్యలేకపోయాను... ఏమిటేమిటో రాస్తాడు... ఆ భాష తెలుగులా అనిపించదు... ఇంగ్లీషులో ఆలోచించి తెలుగులో రాసినట్టుగా వుంటుంది.... ఆ శైలి అంతా గందరగోళంగా ఉంటుంది...!"

నేను వెంటనే ఆమెకేమీ సమాధానం చెప్పలేకపోయాను. ఒక చిరునవ్వు నవ్వి వూరుకున్నాను. ఆవిడ నాకంటే వయసులో పెద్దవారు... నాకంటే పేరున్నవారు... నిస్సందేహంగా కొన్ని మంచి రచనలు చేసిన వ్యక్తి.... అలాంటి వారే అంత అవివేకంగా అనలేను ... అమాయకంగా మాట్లాడితే అప్పటికప్పుడు ఏం చెప్పాలో నాకు అర్థం కాలేదు. బుచ్చిబాబు రచనల గురించి ఆ రోజున ఆవిడ చేసిన విమర్శలాంటివే అంతకు ముందు కూడా నేను చాలాసార్లు విన్నాను. నిజానికి బుచ్చిబాబు రచనలు చదివిన కొత్త రోజుల్లో నాకూ ఇంచుమించు ఇలాంటి అభిప్రాయమే వుండేది. ఆయన రచనలు పలుమార్లు చదివిన మీదటగాని, పాఠకుడిగా రచయితగా నా అవగాహన అంతో ఇంతో పెరిగిన తర్వాతగాని బుచ్చిబాబు గొప్పతనం ఏమిటో నా కర్థం కాలేదు. ఆధునిక తెలుగు సాహిత్యంలో, వస్తువు ఎంపికలోనూ – ఆ వస్తువుకి తగిన రూపాన్ని కల్పించడంలోనూ అపూర్వమైన ధోరణిలో, పూర్తిగా తనదైన మార్గంలో రచనలు చేసిన వ్యక్తి బుచ్చిబాబు. ఆయన ఎంత గొప్ప రచయితో అంత గొప్ప పాఠకుడు – నిరంతర అధ్యయనశీలి. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత సాహిత్య, సాంస్కృతిక, సామాజిక రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా జరిగిన పరిణామాలూ – ముఖ్యంగా సాహిత్య రంగంలో వికసించిన, వేళ్ళు పాతుకుని నిలదొక్కుకుంటున్న నూతన ధోరణులన్నింటినీ ఆయన అధ్యయనం చేశాడు. ఆయన సాహిత్య సృజన ప్రారంభించిన తొలిదశలో చలం, కృష్ణశాస్త్రి వంటి వారు, ఆ తర్వాత సోమర్సెట్ మామ్, బెర్ట్రాండ్ రస్సెల్, సార్త్రే వంటి పాశ్చాత్య రచయితలూ ఆయన్ని ఆకర్షించి ఆకట్టుకున్నారు. బుచ్చిబాబు పాశ్చాత్య సాహిత్యం చదివినంతగా, లేక మథించినంతగా తెలుగు చదవలేదని కొందరంటారు. ఆ మాట కొంత మేరకు నిజం కావచ్చు కూడా!

బుచ్చిబాబు తన రచనల్లో పాత్రల బాహ్యప్రపంచం కంటే భౌతిక స్థితిగతుల కంటే వాటి అంతరంగ చిత్రణకి ఎక్కువ ప్రాధాన్యమిస్తాడు. ప్రేమరాహిత్యమే అన్ని అనర్థాలకీ మూలమని ఆయన నమ్మకం. మనిషి జీవితాన్ని లేదా జీవిత సమస్యల్ని చిత్రించడంలో, విశ్లేషించడంలో తాత్విక ధోరణులు ఎంచుకోవడం కూడా బుచ్చిబాబులో ఎక్కువగా కనిపిస్తుంది. ఆ విధమైన ధోరణివల్ల భౌతిక సత్యాలను విస్మరించడం కూడా జరుగుతూ ఉంటుంది. ఇక భాష, శైలి వంటివి చూస్తే – అవన్నీ పూర్తిగా బుచ్చిబాబు స్వతంత్ర ధోరణికీ, స్వయంప్రతిభకీ నిదర్శనాలుగా నిలుస్తాయి. ఆయన వాక్య నిర్మాణం ఆయనదే, ఆయన పదప్రయోగం ఆయనదే. చలానికి మల్లేనే బుచ్చిబాబుకి కూడా స్త్రీ సౌందర్యం (అది కేవలం బాహ్య సౌందర్యం కాకపోవచ్చు) ఇష్టం – ప్రకృతి సౌందర్యం ఇష్టం. ఆయన స్వయంగా చిత్రకారుడు గనక ఆయన వర్ణనలన్నీ వర్ణచిత్రాల్లా ఉంటాయి. ఆ రంగుల స్వభావమూ, ఆ రేఖల స్వరూపమూ తెలుసుకోగలిగితే తప్ప ఆ చిత్రాలు అంత తేలిగ్గా అర్థం కావు, అందర్నీ అలరించలేవు.

❖ ❖ ❖

శివరాజు వెంకట సుబ్బారావు అన్న అసలు పేరు కంటే 'బుచ్చిబాబు' అన్న కలంపేరుతోనే అందరికీ తెలిసిన బుచ్చిబాబుగారు కొంతకాలం లెక్చరర్‌గా పనిచేసి ఆ తర్వాత ఆకాశవాణిలో చేరారు. నేను రేడియోలో చేరేనాటికి (1963) హైదరాబాద్‌లోనే ఉన్నారో, ఆ తర్వాత కొద్దికాలానికి మద్రాసు నుంచో విజయవాడ నుంచో బదిలీ అయి వచ్చారో నాకిప్పుడు గుర్తులేదుగాని, ఆయన హైదరాబాద్ కేంద్రంలో పనిచెయ్యడం అది రెండో పర్యాయమనుకుంటాను. విద్యార్థి దశలో ఉండగానే 'చివరకు మిగిలేది' నవల, ఆయన రాసిన కొన్ని కథలూ చదివి వుండటం చేత అప్పటికే అత్యంత

ప్రసిద్ధుడైన బుచ్చిబాబుగారిని ప్రత్యక్షంగా చూడటమే కాకుండా ఆయనతో కలిసి పనిచేసే అవకాశం కలిగినందుకు నేను చాలా సంతోషించాను.

రచయితలుగా, కవులుగా, కళాకారులుగా ఎంతగానో ప్రసిద్ధులైనవారు, వేలాది, లక్షలాది మంది ప్రజల హృదయాల్లో పదిలంగా పీఠం వేసుకుని కూర్చున్న వారిలో చాల మందిని దగ్గరగా చూడకపోవడమూ, వాని నిజజీవితాల గురించి తెలియక పోవడమే మంచిదని అనుభవజ్ఞులు అంటారు. అలాంటి చేదు అనుభవాలు నాకూ వున్నాయి. అయితే కొంతమంది మహానుభావులుంటారు. వారిలోని కళానైపుణ్యం ఎంత గొప్పదో, నిజజీవితంలో వారి వ్యక్తిత్వం అంత కన్నా గొప్పది. అరుదుగా కనిపించే అటువంటి మహానుభావుల్లో బుచ్చిబాబుగారొకరు.

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంలో సుమారు నాలుగేళ్ళపాటు బుచ్చిబాబుగారితో పాటు కలిసి పనిచేసే అవకాశం లభించింది నాకు. అప్పటికి ఆకాశవాణిలో పనిచేస్తున్న వారిలో మరెందరో ప్రముఖులూ ప్రసిద్ధులూ వున్నా, ఉద్యోగరీత్యా వారిలో చాల మందితో నాకు ప్రత్యక్ష సంబంధాలుండేవి కావు. రేడియోలో చాల కాలంపాటు ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేసిన బుచ్చిబాబుగారు (పోయేవరకూ అదే ఉద్యోగం) అదే హోదాలో కొంతకాలంపాటు కో–ఆర్డినేషన్ (సమన్వయం) శాఖ నిర్వహించేవారు. ఆ సమయంలో ఎనౌన్సర్ల వ్యవహారాలు కూడా ఆయనే చూస్తూ ఉండటంతో అప్పటికి ఎనౌన్సర్‌గా వున్న నాకు నేరుగా ఆయన పర్యవేక్షణలో పనిచేసే అవకాశం లభించింది.

మరీ అంత పొడుగూ కాదు; పొట్టీ కాదు; మరీ అంత సన్నమూ కాదు; అలాగని లావూ కాదు; బుష్ షర్టు, పాంటు; నున్నగా దువ్విన జుట్టు; ఎప్పుడు చూసినా ప్రసన్నంగా కనిపించే ముఖం; – ఇదీ దాదాపు అర్థశతాబ్దం తర్వాత నా స్మృతి పటలాన నిలిచిపోయిన బుచ్చిబాబుగారి రూపం. ఎప్పుడు చూసినా చేతిలో ఏదో పుస్తకమో పత్రికో ఉండేది. అది తప్పనిసరిగా ఇంగ్లీషు పుస్తకమో, పత్రికో అయివుండేది. బిగ్గరగా నవ్వితే – 'హ్హాహ్హాహ్హా' అంటూ విచిత్రంగా నవ్వేవారు. మగాళ్ళలో తనకంటే చిన్న వాళ్ళందర్నీ 'అబ్బాయ్...' అని పిలిచేవారు. తానొక గొప్ప రచయితనన్న గర్వంగాని, ఆకాశవాణి అధికారినన్న అహంగాని ఆయనలో నేనెప్పుడూ చూడలేదు. చిన్న వాళ్ళు, పెద్దవాళ్ళని తేడా లేకుండా ఎవరితోనైనా మృదువుగా మాట్లాడేవారు.

నేను ఎనౌన్సర్‌గా చేరిన సమయంలోనూ ఆ తర్వాత చాల రోజుల వరకూ కూడా ఆకాశవాణిలో తెలుగు ఎనౌన్స్‌మెంట్లకు వాడే భాష కాస్త కృతకంగా ఉండేది; వాడుక భాష కంటే గ్రాంథికమే ఎక్కువగా ఉండేది. అన్ని ఎనౌన్స్‌మెంట్లకీ ఒకేరకమైన భాష; వైవిధ్యం వుండేది కాదు. ఆకాశవాణి ప్రసారాలు ప్రారంభమైన తొలిరోజుల నాటి పద్ధతులే ఏవిధమైన మార్పూ లేకుండా కొన్ని దశాబ్దాల పాటు కొనసాగాయి. ఎనౌన్సర్ అనేవాడు కార్యక్రమ సమర్పకుడు. అది ఏ కార్యక్రమమైనా దానిపట్ల శ్రోతలకి ఆసక్తి కలిగే విధంగా ఎనౌన్సర్ సమర్పించగలగాలి. సందర్భానుసారంగా తన కంఠస్వరాన్ని పలికించడమే కాకుండా, అందుకనుగుణమైన భాష కూడా ఎంచుకోవాలి. శ్రోతలతో నేరుగా మాట్లాడుతున్నంత సహజంగా ఆ భాష ఉండాలి. ఉదాహరణకి 'ఓపెనింగ్'.... 'క్లోజింగ్' ఎనౌన్స్‌మెంటే తీసుకుందాం. 'ఆకాశవాణి – హైదరాబాద్ కేంద్రం... 405.4 మీటర్లు... 'అనగా'...' – ఇక్కడ 'అనగా' ఎందుకు? 'అంటే'... అంటే ఇంకా బావుంటుంది గదా? అలాగే – 'ఈ ప్రసారం ఇంతటితో సమాప్తం... 'తిరిగి' రేపు ఉదయం..' – ఇక్కడ 'తిరిగి' అనే బదులు 'మళ్ళీ' అనవచ్చు గదా... ఇలాంటివే ఇంకెన్నోవున్నాయి.

ఉద్యోగంలో చేరిన కొత్తలో అందరూ పాటించే పద్ధతిలోనే ఎనౌన్స్‌మెంట్లు చేసినా, రాసినా పోనుపోను – ఈ పద్ధతి ఎంతో కొంత మారితే బావుంటుంది గదా అనిపించేది నాకు. ఒకనాడు ధైర్యం చేసి బుచ్చిబాబుగారిని అడిగాను. నా మనసులో వున్న ఆలోచనలు ఆయనకి వివరించి, 'మీరు పర్మిషన్ ఇస్తే చిన్న చిన్న మార్పులు చేస్తాను...' అన్నాను. అప్పటికి నేను ఆకాశవాణిలో చేరి రెండేళ్ళు కూడా అయిందో లేదో... నేనప్పటికి సాధారణ జూనియర్ ఎనౌన్సర్‌ని... అంతే... అయినప్పటికీ బుచ్చిబాబుగారు నా ప్రతిపాదనకి వెంటనే అంగీకరించి – 'అలాగే చెయ్యబ్బాయ్....' – అన్నారు. ఏవో గొప్ప సంస్కరణలు తీసుకొచ్చానని చెప్పలేనుగాని, బుచ్చిబాబు గారి మాటసాయంతో చిన్న చిన్న మార్పులు చెయ్యగలిగాను. నేను చేసిన మార్పులు కొంతమంది ఎనౌన్సర్లు పట్టించుకున్నారు; మరి కొందరు పట్టించుకోలేదు. ఆ తర్వాత ఆరేడు సంవత్సరాలకి నేను సి.బి.ఎస్ (వివిధ భారతి వాణిజ్య విభాగం)లో చేరిన తర్వాత ఎవర్నీ అడగవలసిన అవసరం లేకుండా; ఎనౌన్స్‌మెంట్లు రాసే పద్ధతిలో నేనే పలు మార్పులు ప్రవేశపెట్టాను.

సందర్భం ఏమిటో గుర్తులేదుగాని, ఒకనాడు సుల్తాన్ బజార్‌లో వున్న 'శ్రీకృష్ణ దేవరాయాంధ్రభాషా నిలయం'లో ఏదో సాహిత్య సభ జరిగితే బుచ్చిబాబుగారు ఆ సభలో మాట్లాడారు. ఆ రోజుల్లో సాహిత్య సభలన్నీ 'భాషానిలయం'లోగాని, 'ఆంధ్ర సారస్వత పరిషత్తు'లో గాని జరిగేవి. ఇప్పటి 'సిటీ సెంట్రల్ లైబ్రరీ' భవనం గాని, 'ప్రెస్‌క్లబ్' భవనం గాని అప్పటికి లేవు. 'త్యాగరాయ గానసభ'; 'సుందరయ్య విజ్ఞాన కేంద్రం' వంటి వేదికలు కూడా అప్పటికి లేవు. సరే, అసలు విషయమేమిటంటే – ఆ సభలో బుచ్చిబాబుగారు మాట్లాడుతూ – 'కథ, నవల, నాటిక వంటి రచనల్లో అవసరమైతే కుల, మతాల ప్రసక్తి వుండొచ్చు; పాత్రల కులమతాలను సూచించవచ్చు.....' అన్నారు. ఆయన వాడిన మాటలు ఇవికాకపోవచ్చుకాని

(మిగతా భాగం పత్రికలో చదవండి)

త్వరలో ప్రారంభం.......

# మన ప్రాచీన సాహిత్యం - చరిత్ర

## వ్యాసకర్తలు :: కనకశర్మ : సత్యశారద

You can download Rupee Symbol font from :

http://blog.foradian.com/rupee-font-version-20


చందాదారులు కండి!
కొంత సొమ్ము ఆదా చెయ్యండి!

స్వదేశీ చందా వివరాలు :

12 సంచికలకు :: ₹ 270 మాత్రమే!
(₹ 30 ఆదా!)
24 సంచికలకు :: ₹ 510 మాత్రమే!
(₹ 90 ఆదా!)
36 సంచికలకు :: ₹ 765 మాత్రమే!
(₹ 135 ఆదా!)
48 సంచికలకు :: ₹ 1020 మాత్రమే!
(₹ 180 ఆదా!)
60 సంచికలకు :: ₹ 1275 మాత్రమే!
(₹ 225 ఆదా!)
100 సంచికలకు :: ₹ 2100 మాత్రమే!
(₹ 400 ఆదా!)
జీవిత చందా : ₹ 6000 మాత్రమే!

విదేశీ చందా వివరాలు :

సర్ఫేస్ మెయిల్ ద్వారా
12 సంచికలకు - US $ 66 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 330 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 400

ఎయిర్ మెయిల్ ద్వారా
12 సంచికలకు - US $ 105 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 368 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 450

గమనిక : విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.

చందా కూపను
(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)

పేరు :......................................................................................

పత్రిక పంపవలసిన
పూర్తి చిరునామా :
..........................................................................
......................................................................................
......................................................................................
......................................................................................

ఫోన్ నెం. : పిన్ ☐☐☐☐☐☐

Sub. Code No. ☐☐☐☐

Amount ₹ ...................................................................

D.D/Cheque/M.O. No : ........................ Date.................

To be drawn in favour of "**RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add ₹ **50/-** (for amounts upto ₹ 1000/-) and ₹ **.65/-** (for amounts above ₹ 1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date : Siganture

207

1-9-286/2/P,
రాంనగర్ గుండు దగ్గర; విద్యానగర్,
హైదరాబాద్ - 500 044
ఫోన్ : 040 - 27071500

Your e-mail ID : ..................................................................



Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500 (0) 2707 7599 (R)
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044.
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020.